వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 07 అక్టోబర్ 2024

## కేంద్ర సహాయమంత్రి పెమ్మసానిని కలిసిన పోస్టల్ ఉద్యోగులు

**పులివెందుల, అక్టోబరు 6, ప్రభాతవార్త :**

గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానిని పులివెందుల పోస్టల్ జీడీఎస్ ఉద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు వారాల కిందట మంత్రిని కలిసి జీడీఎస్ ఉద్యోగులకు పదోన్నతుల సమస్యలను వివరించారు. ఈ మేరకు మూడు వారాల్లో పరిష్కరిస్తానని మంత్రి హామీఇచ్చారన్నారు. ఈ మేరకు మూడు వారాల్లో మంత్రి మాట నిలబెట్టుకోవడంతో పలువురు ఉద్యోగులు ఆయనను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు వరుణ్, వంశీ, నవీన్, కుళ్ళాయిశెట్టిలు మంత్రిని శాలువాలతో సత్కరించారు.



## బాలుడు మృతదేహం లభ్యం

**దువ్వూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరు హరిజనవాడకు చెందిన అమర్ అనే 2 సంవత్సరాల బాలుడు గురువారం సాయంత్రం తప్పిపోయాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దువ్వూరు ఎస్ఐ వినోద్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా గత 3 రోజులుగా వివిధ ప్రాంతాలలో గాలించారు. అలాగే అగ్నిమాపక సిబ్బంది కేసీ కాలువలో నీటిని తగ్గించి వెతికించారు. అయినా ఫలితం కన్పించలేదు. ఆదివారం బాలుని మృతదేహం కేసీ కాలువ వెంబడి వెళ్లి చాపాడు మండలం మొరాయిపల్లె వద్ద గల ఉప కాలువలో బాలుని మృతదేహం కనబడింది.మృతదేహం కుళ్లిపోయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడ నుండి బాలుని మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బాలుడు ఆడుకుంటూ పోయి కాలువలో పడి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. భావిస్తున్నారు.



# సెంచురీకి చేరువులో టమోటా ధరలు

## మదనపల్లెలో కిలో టమోటా రూ.88లు

**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

టమోటాకు ఉన్నఫలంగా ధరలు గణనీయంగా పెరిగాయి. ఆదివారం మార్కెట్‌యార్డులో కిలో టమోటా రూ88లు అత్యధికంగా ధర పలికింది. సెంచరీకి చేరువులో కిలో టమోటా ధరలు పెరుగుతున్నాయి. గత 10రోజులుగా ధరలు పెరగడంతో టమోటా రైతులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. పదకేజీల టమోటా మొదటిరకం రూ.820నుంచి 880ల వరకు ధరలు పలికాయి. గతవారం రోజులుగా ధరలు మోస్తారుగా పెరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఒక్కసారిగా ధరలు పెరగడం వల్ల టమోటా రైతుల్లో ఎనలేని ఆనందం కలుగుతోంది. దిగుబడి తగ్గడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇన్నాళ్ళు 300నుంచి 400మెట్రిక్ టన్నుల వరకు మార్కెట్‌కు టమోటాలు వచ్చేవి. ఆదివారం 110మెట్రిక్ టన్నులు మాత్రం టమోటాలు రావడం జరిగింది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ పెరగడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒడిస్సా, తెలంగాణ, రాష్ట్రాలతో పాటు వివిధ పట్టణ ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. టమోటా ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు.



# శవరాజకీయాలకు వైకాపా స్వస్తి పలకాలి

## రాష్ట్ర మైనార్టీ శాఖామంత్రి ఫరూక్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

శవ రాజకీయాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్వస్తి పలకాలని రాష్ట్ర మైనార్టీ శాఖా మంత్రి ఫరూక్ తెలిపారు. ఆదివారం ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని పుంగనూరులో మైనర్ బాలిక మృతిపట్ల వారి కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరోజు మైనార్టీల పట్ల చిత్తశుద్ధి చూపని జగన్‌మోహన్‌రెడ్డి అధికార మదం దిగడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఎన్నో అకృత్యాలు జరిగినా పట్టించుకొన్న పాపాన పోలేదన్నారు. పలమనేరులో ఓ బాలికను ఆత్మహత్య చేసుకునే ప్రేరేపించిన ఘటన జరిగినా వారి కుటుంబసభ్యులను పరామర్శించడానికికూడా వైకాపా నాయకులు రాలేదన్నారు. ఏనాడు బాధిత కుటుంబాలకు రుపాయి ఇవ్వని జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శించడం హాస్యాస్పద మన్నారు. పుంగనూరులో బాలిక హత్యాచారానికి గురి అవలేదని పోస్టుమార్టం రిపోర్టు, తల్లిదండ్రులు చెబుతున్నా వైకాపా శవరాజకీయాలు చేస్తొందన్నారు. బాలిక మృతి ఘటనలో దోషులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. బాలిక అత్యాచారం జరిగిందని ప్రచారం చేయడంపై బాలిక తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తొందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాంధీ, కరీముల్లా, తులసీరామక్రిష్ణ, నాయకులు బాబునాయుడు, ఆర్‌కె.రామక్రిష్ణ, రామ్మూర్తినాయుడు, సంఘం శీన, ఎస్ఎ.మస్తాన్, ఖాజా, షంషీర్, నాగూర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరుకు 112 క్వింటాళ్లు శనగలు మంజూరు

**దువ్వూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

మండల పరిధిలో రబీ సీజన్‌లో శనగ పంట సాగు చేసే రైతులకు 25శాతం సబ్సిడీతో 112 క్వింటాళ్లు శనగలు మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. దువ్వూరు మండలంలో పెద్దజొన్నవరం, మాసనపల్లె, జిల్లెల్ల గ్రామ సచివాలయల పరిధిలో శణగ పంటను సాగు చేస్తారని అందుకు అనుగుణంగా ప్రభుత్వం 112క్వింటాళ్లు శనగలు మంజూరు చేసిందన్నారు. అవసరం అయిన రైతులు రైతు సేవా కేంద్రానికి వెళ్లి పట్టాదారు పాస్ పుస్తకం సెల్‌ఫోన్ నెంబర్‌తో నగదు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.నమోదు చేసుకున్న 2,3 రోజుల్లో రైతు సేవా కేంద్రానికి శనగలు వస్తాయని అక్కడి నుండి తీసుకువెళ్లాలని సూచించారు. అవసరం అయిన రైతులు మాత్రమే వీటిని వినియోగించుకోవాలని తెలిపారు.

### ప్రభుత్వ మద్యం దుకాణాలలోనే

# అధిక ధరలతో విక్రయిస్తున్న సిబ్బంది

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు పట్టణంలోని మద్యం షాపులలో మద్యం ధరలను పెంచి విక్రయిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా లిక్కర్ ధరలను తగ్గించి ప్రజల మీద బారం పడకూడదనే ఉదేద్శంతో నూతన మద్యం విధానానాకి ఆమోదం తెలిపి టండర్లను పిలిచి కొద్ది రోజుల్లో నూతన షాపులు వస్తున్న నేపథ్యంలో ఈ గత ప్రభుత్వం ఇచ్చన మద్యం దుకాణాల నందు కొత్త రేట్లతో వచ్చిన మద్యాన్ని ఉద్దేశించిన ధరల కంటే 20 నుండి 30రూపాయలు అధికంగా గానాల సిబ్బంది కౌంటర్లోనే విక్రయించడంతో ప్రజలు విస్తుబోతున్నారు. పట్టణంలోని టూ టౌన్ బైపాస్ రోడ్డులో ఉన్న ఒక షాపులో ఆదివారం ఒక మద్యం ప్రియుడు అధిక ధరను ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించగా ఇచ్చిన మధ్యాన్ని వెనక్కి తీసుకొని పంపినట్లు సమాచారం. ఈ విశయమై ఎక్సైజ్ శాఖ సీఐ సురేంద్రనాధ్ రెడ్డిని ప్రభాతవార్త వివరణ అడగ్గా ఈ సంఘటన తమ దృష్టికి రాలేదని, ఒక వేళ మద్యం ధఱలను పెంచి అమ్ముతున్న వారిపై ఆరా తీసి చర్యలు తీసుకంటామని తెలిపారు.

# మద్యం షాపుల కేటాయింపు పూర్తి పారదర్శకం

## అపోహలను ఏమాత్రం నమ్మవద్దు...జిల్లా ఎక్షైజ్ అధికారి మధుసూధన్

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల కేటాయింపులో పూర్తి పారదర్శకంగా టెండర్లు నిర్వహిస్తోందని జిల్లాలో ఔత్సాహిక వ్యాపారులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని జిల్లా ఎక్సైజ్ అధికారి మధుసూధన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారులు మద్యం దుకాణాలకు ధరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిసిన వారు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని లేదంటే 2లక్షల డీడీ లేదా చలానాతో తమ కార్యాలయంలోనే ధరఖాస్తుదారుడు ఆధార్ కార్డు జతచేసి ఇచ్చినట్లు అయితే చాలాని పేర్కొన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎక్సైజ్ పాలసీ ఉత్తమమని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ 10 నుంచి 12 పర్సెంట్ వరకు మాత్రమే లైసెన్స్ దారులకు లాభం ఉండేదని మొదటి సారి ప్రభుత్వం 20శాతం లాభం వచ్చేలా నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అంతేకాకుండా దుకాణాల ఏర్పాటులో కూడ లైసెన్స్ దారుడు ఇష్టం వచ్చినట్లుగానే ఏర్పాటుచేసుకునేలా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. మున్సిపాల్టీ ధరఖాస్తు దారుడు మున్సిపాల్టీ పరిధిలో మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని, రూరల్ లో ధరఖాస్తుదారుడు ఎక్కడైనా దుకాణం ఏర్పాటుచేసుకోవచ్చని స్పష్టం చేశారు. అయితే దుకాణాల ఏర్పాటుతో మాత్రం ప్రభుత్వ నిబంధణల మేరకు గుడి బడి నిబంధణ మాత్రం తప్పనిసరిగా పాటించాల్సిందే అని స్పష్టం చేశారు. ఈ విశయంలో ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. అలాగే అర్బన్‌లో కానీ, రూరల్ కానీ దుకాణానికి దుకాణానికి మధ్య దూరం విశయంలో ఎలాంటి నిబంధనలు లేవని పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి లైసెన్స్ పొందిన దుకాణాదారుడు వ్యాపారం చేసుకోవచ్చని పేర్కొన్నరు. ఎలాంటి అనుమానాలు ఉన్న హెల్ప్‌లైన్‌లో సమాచారం కోరవచ్చున్నారు. 9వ తేది రాత్రి వరకు ధఖాస్తులు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. సమావేశంలో రాజంపేట సీఐ మల్లిక పాల్గొన్నారు.

## రాజకీయ కక్షసాధింపుతోనే రాయలసీమను నిర్లక్ష్యం

**వేంపల్లె, అక్టోబరు 6, ప్రభాతవార్త ః**



రాజకీయ కక్ష సాధింపుతోనే రాయలసీమను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విధానానికి స్వస్తి పలకకపోతే రాయలసీమ ఉద్యమానికి ఆజ్యం పోసినట్లేనని సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం అన్నారు. వేంపల్లెలో ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు. వివిధ రంగాలలో శిక్షణ, నైపుణ్యం, మార్కెటింగ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కడపలోని కొప్పర్తి పారిశ్రామిక కేంద్రంలో ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల సాంకేతిక కేంద్రంను సీఎం చంద్రబాబునాయుడు సీఆర్‌డీఏకు తరలిస్తూ తీసుకువచ్చిన జీవో నంబరు 56ను తక్షణం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. జాతీయ వైద్య మండలి ఈ విద్యా సంవత్సరంలో పులివెందుల వైద్య కళాశాలకు 50సీట్లు, పాడేరుకు 50 సీట్ల భర్తీకి అనుమతిస్తే సీఎం చంద్రబాబునాయుడు కడప జిల్లాపై కనికరం లేకుండా వచ్చిన సీట్లను వద్దని చెప్పిన దుర్మార్గుడు అన్నారు. అభివృద్ధిని వికేంద్రీకరించాలని, రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని ఒకవైపు రాయలసీమ ప్రజలు కోరుతోంటే హైకోర్టు బెంచ్ ప్రకటన రాయలసీమను మోసం చేయడమే అన్నారు.

### తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి

# ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలి



**వేంపల్లె, అక్టోబరు 6, ప్రభాతవార్త ః**

వేంపల్లెలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అధికారులను కోరారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఐదు మండలాలకు కూడలైన వేంపల్లెలో ఉన్న ఆర్టీసీ బస్టాండును తొలగించి గత ప్రభుత్వ పాలనలో రూ.3కోట్లతో నూతన ఆర్టీసీ బస్టాండు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే ఇప్పటి వరకు బస్టాండు పూర్తి కాలేదన్నారు. రోడ్డు వేయాలన్న ఉద్దేశంతో పాత మరుగుదొడ్లను తొలగించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇదివరకు ఉన్న మరుగుదొడ్లకు ఆర్టీసీ అధికారులు బీగాలు వేశారన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ అధికారులు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మరుగుదొడ్లు లేకపోవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు, గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి ఆర్టీసీ అధికారులు మరుగుదొడ్లకు తాళాలు తీసి ఉపయోగంలోకి తేవాలని ఆయన కోరారు.

## ధనలక్ష్మి దేవి అలంకరణలో వాసవీ మాత

**దువ్వూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

స్థానిక అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ మరకత వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వాసవీమాత ధనలక్ష్మి దేవి అలంకరణలతో భక్తులకు దర్శణం ఇచ్చింది. ఈ సంధర్భంగా దేవస్థానం నందు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి వివిధ రకాల నోట్లతో మాలలు ఏర్పాటుచేశారు. దువ్వూరు ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు.



# రాజంపేట దోపిడిలో గజ దొంగ అరెస్ట్

## 45కేసుల్లో నిందితుడు.. రెండేళ్లుగా పోలీసుల కళ్లు కప్పి-డీఎస్పీ ఎన్.సుధాకర్



**రాజంపేట అర్బన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

గత రెండేళ్లుగా పోలీసుల కళ్లు కప్పి తిరుగుతూ రాష్ట్ర వ్యాప్తంగా 44 చోరీలు చేసిన దోపిడి దొంగ వేముల పల్లె విజయ్‌కుమార్‌ను రాజంపేట అర్బన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటివలే దోచుకున్న సొత్తులు స్వాధీనం చేసుకున్నారు. రాజంపేట డీఎస్పీ ఎన్.సుదాకర్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 20వ తేది రాత్రి చిత్తూరు టీచర్‌గా పనిచేస్తున్న కొప్పు నాగరాజు ఇంట్లో దోచుకున్నాడని అన్నారు. రైల్వేస్టేషన్‌కు సమీపంలో దొంగతనాలు చేసే అలవాటు ఉన్న విజయ్ కుమార్ రాజంపేటలో కూడ కృష్ణానగర్‌కు వచ్చి దోచుకున్నాడన్నారు. రాజంపేట అర్బన్ సీఐ ఎల్లంరాజు ఈ చోరి విశయమై ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి చోరీపై దర్యాప్తు చేశారన్నారు. దర్యాప్తులో భాగంగా విజయ్‌కుమార్ విశయం తెలిసిందన్నారు. నిందితున్ని రైల్వే స్టేషన్ వద్ద శనివారం అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 136.76 గ్రాముల బంగారు,9650రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గత రెండేళ్లుగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతూ దోపిడీలకు పాల్పడేవాడన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని అనపర్తి, సామర్లకోట, తాడేపల్లి గూడెం, తణుకు, ద్వారకా తిరుమల పోలీస్‌స్టేషన్ల పరిధిలో కూడ పలు దొంగతనాలు చేశాడని పేర్కొన్నారు. నిందితున్ని పక్కా వ్యూహంతో పోలీసులు పట్టుకున్నారన్నారు. నిందితున్ని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

## వ్యక్తిగత కారణాలతో తమ వెంచర్లపై ఆసత్య ఆరోపణలు

### సాయి కృప నగర్ వెంచర్ నిర్వాహకులు వేముల శ్రీనివాసులు

**ప్రొద్దుటూరు అక్టోబర్ 06, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సాయి కృపఎంక్లేవ్, సాయికృప నగర్, సాయి శ్రీ నగర్లవెంచర్ల నిర్వాహకులలో ఒకరైన శివారెడ్డిపై ఉన్న వ్యక్తిగత కారణాలతోనే కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మెన్ టీవీ మహేశ్వర్ రెడ్డి తమ వెంచర్లపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని నిర్వాహకులలో ఒకరైన వేముల శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఈవి మహేశ్వర్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలో 2005 సాయి కృప నగర్ నందు ఈవి మహేశ్వర్ రెడ్డి తన సతీమణి పేరు మీద మూడు కొనుగోలు చేశారని, తిరిగి 2021లో అధిక ధరలకు విక్రయించారని వివరించారు. ఆయా వెంచర్లపై ఆయన అవాస్తవాలు, అసత్యాలు మాట్లాడటం సమంజసం కాదన్నారు. గతంలో శివారెడ్డి అనే మా వాటాదారుడుకి ఈవి మహేశ్వర్ రెడ్డికి వ్యక్తిగత కారణాల దృష్ట్యా నేడు తమ వెంచర్లపై దుష్ప్రచారం మొదలు పెట్టాడని తెలిపారు. 2005వ సంవత్సరంలోనే తమకు పంచాయతీ నుండి అనుమతులు లభించాయని అయితే నాడు పంచాయతీ అధికారులు లేఔట్లకు పాటించవలసిన నియమ నిబంధనలు తమకు పూర్తిగా తెలపలేదని దీన్ని చేసుకున్న మహేశ్వర్ రెడ్డి తమపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి చెందాల్సిన ఆదాయం రాకుండా చేశారని తమ వెంచర్లపై ఆయన స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ కోర్టుకు వెళ్లారని అన్నారు. జిల్లా అధికారులు ఆర్డీఓ స్థానిక తహసీల్దార్ ఆదేశాల మేరకు అందిన నోటీసుల ప్రకారం 48 లక్షలు చెల్లించాల్సి ఉండగా అందులో 8లక్షల రూపాయలు చెల్లించినట్లు చెప్పారు మిగిలిన నగదును చెల్లించేందుకు కొంత సమయం ఇవ్వాలని అధికాలను లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. తమ వెంచర్లలో ఎక్కడ ప్రభుత్వ భూమి లేదని ప్రభుత్వానికి చెల్లించాల్సిన దాంట్లో చెల్లించలేక పోలేదన్నారు. గతంలో కొత్తపల్లి పంచాయతీ అధికారులు ఇచ్చిన ప్లాన్ అనుమతులు కాపీ కలెక్టర్ నోటీసులు ఆర్డీఓ లేఖలు ఇతర పత్రాలను వారు మీడియా ముందు ఉంచారు. కేవలం వ్యక్తిగత కారణాలతోనే ఆరోపణలు చేయడంలో జడ్చర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాస్తవంగా ఈ వెంచర్లలలో లోపాలు ఉన్నట్లు అయితే తన కుటుంబ సభ్యుల పేర్ల మీద కొనుగోలు చేసిన ప్లాట్లను ఇతరులకు ఎలా విక్రయిస్తారో చెప్పాలని ఆయన మహేశ్వర్ రెడ్డిని ప్రశ్నించారు. 20ఏళ్ల క్రితం వేసిన వెంచర్ల బాధ్యత గల నిర్వాహకునిగా తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా మీడియా ముందుకు వచ్చి సమాధానం ఇస్తున్నారని శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో ప్లాట్ల కొనుగోలుదారులు రత్నాకర్, జయశంకర్ రెడ్డి, వీరారెడ్డి, చెనరాయుడు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట ట్రెజరీలో ఇంటి దొంగలు పడ్డారు

## నలుగురు సస్పెన్షన్, క్రిమినల్ కేసునమోదు

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

మామూళ్లకు అలవాడు పడిన ఉద్యోగులు ప్రభుత్వ ఆస్థులను కూడ వదలడం లేదు. ట్రెజరీ అంటే భద్రంగా ఉంటుందని పోలీస్‌స్టేషన్‌ను కాదని ట్రెజరీలో దాచి పెడితే కూడ మాయం అయ్యాయి. అధికారులకు తెలిసి కూడ ప్రేక్షక పాత్ర పోషించారు. దొంగ ఎవరనేది చెప్పలేదు. పత్రికల్లో వార్తలు రావడంతో రాజంపేట ట్రెజరీలో జరిగిన దందా బయటపడింది. తిలా పాపం తళా పిడికెడు అన్నట్లు సొమ్ము దోచుకున్న దొంగతో పాటు తెలిసి కూడ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోకుండా నాటకాలు ఆడిన నలుగురిపై అన్నమయ్య జిల్లా ట్రెజరీ అధికారి మొహబూబ్ సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. 3ఏళ్ల క్రితం ఉపాధి కూలీలు పనిచేస్తుండగా పురాతనమైన నానేలు బయటపడ్డాయి, ఈ నానేలకు పోలీసుల ద్వారా ట్రెజరీకి స్వాధీనం చేశారు. ట్రెజరీలో భద్రపరిచారు. కొంత నగదును పోలీసులు ఓ కేసుకు సంబంధించి ట్రెజరీలోనూ బద్ర పరిచారు. ఇవన్ని మాయం అయ్యాయి. దీంతో ఆ నోట ఈ నోట పడి ట్రెజరీ ఉన్నతాధికారుల దృష్టికి పోయింది. దీనిపై జిల్లా ట్రెజరీ అధికారి రాజంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రిమినల్ కేసు కూడ నమోదైంది. దీంతో వెంటనే రాజంపేట ట్రెజరీ అధికారి రమేష్ రెడ్డి, ఏటీఓ అమీరుద్దీన్, షరాబ్ మురళీ, అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ కేసుకకు సంబంధించి పోలీసుల విచారణ జరుగుతోందని డీటీఓ మొహబూబ్ వార్తకు తెలిపారు. పోలీస్ విచారణ తర్వాత పురాతన నాణెలు మాయం కేసుకు సంబంధించి అసలు విశయం తెలుస్తొందన్నారు. ట్రెజరీలో నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు.



## వర్షాలు కురిపించి కరుణించి కాపాడు గంగమ్మా

### - వేలాది భక్తులతో కిటకిటలాడిన గంగమ్మ ఆలయం



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 06, ప్రభాతవార్త :** గంగమ్మ దేవత వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లీ అంటూ ఆదివారం గంగమ్మ దేవతకి వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి తల నీలాలు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయానికి భక్తులు తరలిరావడంతో క్యూలైన్‌లలో అమ్మవారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు. భక్తులకు తాగు నీరు ఇబ్బందులు తప్పలేదు. ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్నపాటి జాతరను తలపించింది. ఆలయ ప్రత్యేక అధికారి మారుతి ప్రసాద్‌లు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టుపక్కల ప్రాంతాల వారు కాకుండా ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ పూజారులు చెల్లు వంశీయులు శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మీ దేవి అలంకారంలో...



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 06, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని విశ్వభారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళదేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శ్రీమహాలక్ష్మీ దేవిగా అమ్మవారిని 500 రూపాయలు, 2వేల రూపాయలు, 100 రూపాయల నోట్లతో ప్రత్యేకమాలతో అమ్మవారిని ప్రధాన అర్చకులు శ్రీహరిస్వామి అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు, మంగళ హారతుల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేశ్వరమ్మ, ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్‌రెడ్డి, భూదేవమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కంపుకొడుతున్నా పట్టించుకోని అధికారులు



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 06, ప్రభాతవార్త :** లక్కిరెడ్డిపల్లె బస్టాండు నందు కంపు కొడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం సిపిఐ బృందంతో కలిసి బస్టాండు ఆవరణంలో పర్యటించారు. కంపు కొడుతున్నా మురికి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ వార్డులో చూసినా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో మురికి నీరు ఇళ్ల మధ్యలో రోడ్లమీద రావడంతో చుట్టు పక్కల ప్రజలకు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, మురికి నీటి వల్ల దోమలు పెరిగి విషజ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం లక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, సిసి రోడ్లు, ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు 20 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎన్ రమేష్, కె. ఓబులేసు, ఎం. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు



**గాలివీడు, అక్టోబర్ 6(ప్రభాతవార్త):** నాల్గవ రోజు లలిత త్రిపుర సుందరీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని గోపనపల్లె గ్రామం పూజారివారిపల్లెలోని ఇరుగులమ్మ ఆలయంలో ఆదివారం నాల్గవ రోజు అర్చకులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు అమ్మవారిని పూజిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అమ్మను భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి శత్రువులను లేకుండా చేస్తుందని, ధనా దాయాన్ని పెంచుతుందని వ్యాఖ్యానించారు. అంతేగాక ఆయుష్షును వృద్ధి చేసి ఆరోగ్య బలాన్ని ఇస్తుందన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పీలేరు, అక్టోబరు 06 ప్రభాతవార్తః** నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో వెలసిన శ్రీనల్లవీర గంగాభవాని అమ్మవారి ఆలయం, శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ ఆలయంలో, చీనేపల్లె యల్లమ్మ, గండబోయినపల్లెలో వెలసిన శ్రీసత్యమ్మ దేవి, పట్టణంలోని చిత్తూరు మార్గంలోని గ్రామదేవత శ్రీయల్లమ్మ తల్లి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు అమ్మవార్లను ఓం శ్రీ మాత్రేనమః వారాహిదేవి అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులైయ్యారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## డిటిగా శ్రీనివాసులరావు



**నిమ్మనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** నిమ్మనపల్లె మండలం డీటిగా జి.శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు తహశీల్దార్ దనాంజేయులు కలసి బాధ్యతలు తీసుకొన్నారు. ఇక్కడ పనిచేసిన డిటి తపశ్వని కురబలకోట మండలానికి బదిలీ కాగా రామసముద్రంలో పనిచేస్తున్న శ్రీనివాసరావు బాధ్యతలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వాసులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## రైతులకు పిఎం కిసాన్ నిధులు విడుదల

**నిమ్మనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** నిమ్మనపల్లె మండలంలోని 10 గ్రామ పంచాయితీల్లోనూ రైతులకు 18వ విడత కింద ఒకొక్కరికి రూ.2చొప్పున 6449మంది రైతులకు రూ.1.28కోట్లు విడుదల అయినట్లు వ్యవసాయ శాఖ అధికారి మురళీమోహన్ తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిడిఓ



**కురబలకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు సహకారంతో కృషి చేస్తానని నూతన ఎంపిడిఓ గంగయ్య అన్నారు. ఆయన కలికిరి నుంచి కురబలకోట ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసేలా మండల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చొరవ చూపుతానన్నారు.

## 25 మంది ఏఎన్ఎమ్‌లకు జీఎన్ఎం శిక్షణ పూర్తి



**పీలేరు, అక్టోబరు 06 ప్రభాతవార్తః** 25 మంది ఏఎన్ఎమ్‌లు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జీఎన్ఎమ్ శిక్షణ పూర్తి చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఆసుపత్రిలో శిక్షణ పూర్తిచేసుకున్న ఏఎన్ఎంలను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో రెండు సంవత్సరాలుగా జీఎన్ఎం శిక్షణ పొందడంతో పాటు రోగులకు సేవలందించారని అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఏఎన్ఎంలను రిలీవ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఈశ్వర సురేంద్ర, నాగవేణి,శ్రీలత, తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వెండి అలంకరణలో చౌడేశ్వరీ అమ్మవారు



**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఆదివారం శ్రీచౌడేశ్వరీ అమ్మవారు భక్తాదులకు వెండి అలంకరణలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తాదులు శ్రీ చౌడేశ్వరీ దేవస్థానంకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పూజలు సందర్భంగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తాదులకు సి.చంద్రమోహన్‌నాయుడు, సుధారాణిలు అల్పాహారాన్ని అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మెన్ పురాణం చంద్రశేఖర్, కమిటీ సభ్యులు వారిని సత్కరించారు. ఉత్సవాల్లో భాగంగా చౌడేశ్వరీ ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది.

## లలితాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి



**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఆదివారం లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని అర్చకులు అత్యంత సుందరీకరంగా అలంకరించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్యులు అధ్యక్షులు ఓంప్రకాష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా 9రోజులు పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

## నిమ్మనపల్లె మండలంలో పలువురు బదిలీలు



**నిమ్మనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ సెక్రెటరీలను ప్రభుత్వం బదిలీ చేసిందని ఎంపిడిఓ రమేష్‌బాబు తెలిపారు. బదిలీ అయిన వారిలో వెంగంవారిపల్లె గ్రామ కార్యదర్శి వెంకటరమణారెడ్డి నిమ్మనపల్లెకు, రెడ్డివారిపల్లె గ్రామకార్యదర్శి మారప్పను రాచవేటివారిపల్లెకు అగ్రహారం గ్రామ కార్యదర్శి మంజులను మదనపల్లెలోని అంకిశెట్టివారిపల్లెకు, తవళం గ్రామ కార్యదర్శి రెడ్డమ్మను రామసముద్రం మండలం మినికి గ్రామానికి, రెడ్డివారిపల్లె గ్రామ కార్యదర్శి ఎర్రమల్లయ్యను వాల్మీకిపురం మండలం కూరపర్తికి, సామకోటివారి పల్లె గ్రామ కార్యదర్శి నాగవల్లిని మదనపల్లె మండలం బొమ్మనచెర్వుకు, తవళం గ్రామ సచివాలయ అధికారి అశోక్‌కుమార్‌ను చీకలుబైలుకు, రాచవేటివారి పల్లె వెంకటేష్‌ను బండ్లపైకి, బండ్లపై నుంచి పురుషోత్తంను రాచవేటివారి పల్లెకు బదిలీ అయినట్లు ఎంపిడిఓ తెలిపారు. అదే విధంగా తవళం గ్రామ కార్యదర్శిగా గౌతమి, అగ్రహారం గ్రామ కార్యదర్శిగా శ్రీనాథ్‌ను, రెడ్డివారిపల్లె గ్రామ కార్యదర్శిగా గాయత్రిని బదిలీ అయినట్లు తెలిసింది.

## ఇబ్రహీంను పరామర్శించిన కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా



**కడప కార్పొరేషన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని నంబూరులోని తన నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీంను కడప మాజీ డిప్యూటీ మేయర్ బి.ఆరీఫుల్లా, ఇతర టీడీపీ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం ఆరోగ్య పరిస్థితిని ఆరీఫుల్లా అడిగి తెలుసుకున్నారు. ఇబ్రహీం త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో తిరిగి చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. టీడీపీ నాయకులు సౌకత్, నాగూర్ మీరా, సొహెల్ తదితరులు ఇబ్రహీంను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## 8 మద్యం దుకాణాలు



**సిద్దవటం, అక్టోబరు 6, ప్రభాతవార్త:** సిద్దవటం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 8 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిద్దవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. సిద్దవటం మండలంలో 5 దుకాణాలకు ఒంటిమిట్ట మండలంలో 2, అట్లూరులో 1 మద్యం దుకాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైనా లేదా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని 11వ తేదీ కడప జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక ఉంటుందని సీఐ తెలిపారు.

## అమ్మవారి సేవలో జుడిషియల్ మెజిస్ట్రేట్

**సిద్దవటం, అక్టోబరు 6, ప్రభాతవార్త:** సిద్దవటం మండలం మాచుపల్లి రేణుక ఎల్లమాంబ దేవాలయంలో ఆదివారం సాయంత్రం దాదాపు 500 మంది మహిళలు గ్రామస్థులచే ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ డా.పసుపులేటి శంకర్ హాజరయ్యారు. ఆలయ సంప్రదాయాలతో ఆయనకు భాజా భజంత్రీల మధ్య స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేయాలన్నారు. దేవీ నవరాత్రుల సమయంలో అమ్మవారి దర్శనం చేసుకుంటే ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రైతు సోదరులు గ్రామ సర్పంచ్ ప్రతినిధి విజయభాస్కర్‌రెడ్డి, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## కడపలో క్లబ్బులపై పోలీసుల దాడి



**కడప క్రైం, అక్టోబరు 6, ప్రభాతవార్త:** నగరంలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న క్లబ్బులపై కడప ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎస్.రమాకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. కడప తాలూకా పరిధిలోని ఓ క్లబ్బుపై దాడి చేయగా నిబంధనలకు విరుద్ధంగా పేకాట ఆడుతున్నారని వారిలో 17 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3495 నగదును స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ పీఎస్ పరిధిలో రెండు క్లబ్బులపై దాడి చేయగా ఓ క్లబ్‌లో 17 మందిని అదుపులోకి తీసుకొని రూ.9540 స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కడప డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరఉల సమావేశంలో ఇన్‌ఛార్జి డీఎస్పీ రమాకాంత్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా క్లబ్బుల్లో పేకాట నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రామకృష్ణ, కడప తాలూకా సీఐ వెంకటేశ్వర్లు, కడప రిమ్స్ పీఎస్ సీఐ సీతారామరెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో అదనంగా 6వేల క్వింటాళ్ల ఉలవలు మంజూరు

**రాయచోటి, అక్టోబరు 6, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలో రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఉలవ పంట సాగు చేయడం జరుగుతోంది. దీంతో ప్రభుత్వం జిల్లాకు 80% సబ్సిడీతో 9500 క్వింటాళ్ల ఉలవలు మంజూరు చేయడం జరిగింది. ఈ ఉలవలు సరిపోక పోవడంతో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చొరవ తీసుకొని రైతుల కోసం మరో 6వేల క్వింటాళ్లు ఉలవలను అన్నమయ్య జిల్లాకు తెప్పించడం జరిగింది. జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం 80% సబ్సిడీతో అందించే ఉలవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంత్రి కోరారు. రైతుల సంక్షేమం కోసం మంత్రి రాష్ట్ర ఉన్నతాధికారులతో సంప్రదించి తమ జిల్లాలోని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీలను అన్నమయ్య జిల్లా రైతులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అధికారులను కోరడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని రైతు సోదరులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## సేవలకు గుర్తింపుగా

### నంది అవార్డు అందుకున్న కొండపల్లి సుబ్బారావు



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** బద్వేలు పట్టణంలో అనేక సంవత్సరాలుగా నిరుపేద ఆర్యవైశ్యులకు అనేక రకాలుగా చేయూతనిస్తూ అలాగే కుల,మతాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడంలో కొండపల్లి చిన్న సుబ్బారావు అందించిన సేవలు పలువురి ప్రశంసలందుకున్నాయి. ఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులుగా రెండు పర్యాయాలుగా ఉంటూ అమ్మవారిశాల అభివృద్ధే ధ్యేయంగా వారి శక్తివంచన లేకుండా అమ్మవారిశాలను అన్ని విధాలా పలువురి ఆర్యవైశ్య దాతల సహకారంతో అభివృద్ధి చేయడంలో అభినందనీయం. ముఖ్యంగా ఎంతోమంది నిరుపేద వైశ్యులు వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్థిక స్థోమత లేక బయటి వడ్డీలకు వ్యాపారాలు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్న తరుణంలో ఆయన వడ్డీలేని రుణాలను అందజేస్తూ వైశ్యుల వ్యాపారాభివృద్ధికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి వారి సమస్యల పరిష్కారంలో ముందుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. కొండపల్లి సుబ్బారావు సేవలను గుర్తించి యోగివేమన యూనివర్సిటీ ఈసి మెంబర్‌గా ఆయనను నియమించారు. ఇటీవల బెంగుళూరులో ఆయన సేవలను గుర్తించి వారికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును అందజేశారు. అలాగే కొండపల్లి సుబ్బారావు సేవలు జిల్లా స్థాయిలో అందించిన సేవలకు గాను మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ సిటీకల్చర్‌నందు జరిగిన సమావేశంలో సామాజిక సేవలకు గాను నంది అవార్డును ఎంపీ చౌదరి చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు. ఈ అవార్డు రావడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి వారి సేవచేసేందుకు ముందుంటానని తెలుపుతూ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నంది అవార్డు అందుకున్న వెంకటసుబ్బయ్య: బద్వేలు పట్టణంలో ఓ ఛానల్‌లో పనిచేస్తున్న చీదళ్ల వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి వారికి మనం ఫౌండేషన్ వారు మహాత్మ గాంధీ సేవారత్న నేషనల్ నంది అవార్డును అందజేసినట్లు ఆయన తెలిపారు.



## త్రిపుర సుందరీ దేవిగా...

**సిద్దవటం, అక్టోబరు 6, ప్రభాతవార్త:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్దవటం మండలం ఉప్పరపల్లి గ్రామ సాయినగర్‌లో 4వ రోజు ఆదివారం విజయ దుర్గాదేవి భక్తులకు లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారికి 27 కలశాలతో విశేష అభిషేకం నిర్వహించారు. సాయంత్రం దర్శనానికి వచ్చిన భక్తులకు పసుపు కుంకుమ సమర్పించారు. విగ్రహ దాత పుత్త రామచంద్రయ్య కుమారులు పుత్త బాబు, పుత్త నాగభూషణం వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుత్త బాబు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా దసరా వేడుకలు ఘనంగా శరన్నవ రాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని ప్రతి కుటుంబంలో అమ్మవారి అనుగ్రహం ఉండి వ్యాపార ఉద్యోగ పంట పొలాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. దసరా పండగ పర్వదినాన అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక కోలాటాలు, భాజా భజంత్రీల మధ్య గ్రామోత్సవం జరిపి నిమజ్జన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.



## ఇరు వర్గాల ఘర్షణ

**యర్రగుంట్ల, అక్టోబర్ 06, ప్రభాతవార్త:** యర్రగుంట్ల మండల పరిధిలో గల హనుమాన గుత్తి గ్రామంలో శనివారం అర్ధరాత్రి టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో వెంకట రాముడు అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కాగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పాత కక్షల వల్లే ఈ ఘర్షణ చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## భ్రమరాంబికాదేవికి పూజలు



**తంబళ్లపల్లె, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీభ్రమరాంబికా దేవికి ఆలయ ఈవో మునిరాజు, రికార్డు అసిస్టెంట్ కొండకిట్టల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాములు ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, దూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. శ్రీ భ్రమరాంబికా దేవిని కుస్మాండ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కొండకు హాజరైన భక్తులకు ఈవో ఆధ్వర్యంలో సౌకర్యాలతో పాటు అన్నదానం నిర్వహించారు.

## మొక్కలు పెంపకం వేగవంతం



**తంబళ్లపల్లె, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పండ్ల తోటల మొక్కల పెంపకం కార్యక్రమం వేగవంతంగా జరుగుతోంది. మండలంలోని తంబళ్లపల్లె, గుండ్లపల్లె, ఎర్రసానిపల్లె, ఆర్ఎన్.తాండా, జుంజురపెంట, బాలిరెడ్డిగారిపల్లె, కోసువారిపల్లె, రేణిమాకులపల్లె, కొటాల పంచాయతీలలో ఏపీవో అంజనప్ప ఆదేశాల మేరకు ఈసీ రామన్న సూచనలతో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకంలో రైతులు మామిడి, అల్లనేరేడు, సపోటా పండ్ల మొక్కలు నాటడానికి ప్రోత్సహిస్తున్నారు. అదే విధంగా బీడు భూములు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో నీలగిరి, చింత, కానుగ మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఈసీ మొక్కల పెంపకాన్ని పరిశీలించి సంతృప్తి చెంది పాడి రైతులు పశుగ్రాసం, సిరికల్చర్ పెంపకానికి ముందుకు రావాలని సూచించారు.

## మంచినీటి సమస్య పరిష్కారం



**కలికిరి, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పెద్దఎల్లంపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సహకారంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించారు. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు మరమ్మతులకు గురికావడం, అలాగే గ్రామంలోని పైపులైను దెబ్బతిని మరమ్మతులకు గురికావడంతో మంచినీరు కలుషితం కావడంతో గ్రామస్థులు స్థానిక సర్పంచ్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను సర్పంచ్ మండల స్థాయి అధికారుల దృష్టికి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి రక్షిత మంచినీటి బోరు మరమ్మతులు చేయించడంతో పాటు రూ.2లక్షలు పంచాయతీ నిధులతో నూతన పైపులైను ఏర్పాటు చేయడంతో పాటు ఇంటింటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది.

## రక్తదాతలుగా మారండి - ప్రాణాలను నిలపండి



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 06, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారి మరో ప్రాణదాతలుగా నిలవాలని లక్కిరెడ్డిపల్లె హెల్పింగ్ బ్లడ్ క్యాంప్ సంస్థ సలీం, మునీర్, ముజాహిద్, ఇంతియాజ్, మహబూబ్‌బాషాలు పేర్కొన్నారు. మండలంలోని జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం హెల్పింగ్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాజంపేట డాక్టర్ల సంఘ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రక్తం మరొకరికి దానం చేయడం వల్ల ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఫకీరయ్య, యనమల, కావలి ఆంజినేయులు, బిజెపి నాయకులు కొర్లకుంట కృష్ణ, మల్లీ, విశ్వనాథ్, విజయమోహన్, పొట్టిబాబు, నాగరాజు, జయరామిరెడ్డి, యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ మద్యం దుకాణాల దరఖాస్తు చేసుకోవాలి

### - ప్రొవిజన్ అండ్ ఎక్సైజ్ సిఐ హిమబిందు

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 06, ప్రభాతవార్త :** ప్రైవేట్ మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సిఐ హిమబిందు పేర్కొన్నారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె ఎక్సైంజ్ పరిధిలోని లక్కిరెడ్డిపల్లె 2 షాపులు, రామాపురం2, షాపులుగా గాలివీడు 3 షాపులకు ఎవరైనా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. 9వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. 10న దరఖాస్తుల పరిశీలన, 11న ఉదయం 8 గంటలకు రాయచోటి లయ గార్డెన్స్ నందు అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు లక్కీ డ్రిప్ ద్వారా కేటాయిస్తారన్నారు. దరఖాస్తు దారులు ఎవరైనా ఉంటే లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ కార్యాలయం నందు, లక్కిరెడ్డిపల్లె మీ సేవా ఆన్‌లైన్ సెంటర్ నందు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అహ్మద్, ఈశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యుత్ ఏఈగా నాగరాజు



**నిమ్మనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిమ్మనపల్లె విద్యుత్ ఏఈగా నాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏఈ వసంతరెడ్డి బదిలీ కాగా కురబలకోట మండలం నుంచి నాగరాజును నిమ్మనపల్లె బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎల్ఐ చక్రపాణి, నారాయణ, వెంకటేష్, గోయిందు, కళాంబాషా, లైన్‌మెన్‌లు, సిఫ్ట్ ఆపరేనేటర్లు విద్యుత్‌శాఖా సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

## శుద్ధిచేసిన నీటిసరఫరాకు చర్యలు : ఎమ్మెల్యే



**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

పట్టణంలో శుద్ధిచేసిన నీటిసరఫరాకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. ఆదివారం ఇందిరానగర్‌లోని మినరల్ వాటర్‌ప్లాంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుద్ధిచేసిన నీటిని తాగడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం రూరల్ మండలంలోని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ బాబుకాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తెచ్చారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేకచర్యలు తీసుకొంటామన్నారు. అనంతరం పుంగనూరులో మైనర్ బాలిక మృతిపై హోంశాఖామంత్రి వంగలపూడి అనితతో కలసి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభోత్సవంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, స్థానిక మైనార్టీ నాయకులు, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ డిగ్రీ అవార్డు అందుకున్న కొంకుల రాంబాబు



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

బద్వేలు పట్టణంలో అనేక సంవత్సరాలుగా టీడీపీ పార్టీలో కీలక పాత్ర వహిస్తూ నిరంతరాయంగా ప్రజలకోసం కృషిచేస్తున్నటువంటి టీడీపీ సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు సేవలను గుర్తించి మనం ఫౌండేషన్ వారు ట్రాన్స్‌ఫర్మేరేషన్ లీడర్ షిప్‌లో డాక్టరేట్ డిగ్రీ అవార్డు అందుకున్నట్లు రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నియోజకవర్గ స్థాయిలో అందించిన సేవలను మనం ఫౌండేషన్ వారు గుర్తించి హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండు వద్ద కల్చరల్ హాల్ నందు జరిగిన ప్రత్యేక సమావేశంలో ట్రాన్స్‌ఫర్మేరేషన్ లీడర్ షిప్‌లో డాక్టరేట్ డిగ్రీ పొందడం తనకు సంతోషదాయకరంగా ఉందన్నారు. ఈ డాక్టరేట్ రావడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి వారి సేవచేసేందుకు ముందుంటానని తెలుపుతూ మనం ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విధ్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**




విధ్యార్థులు చదువుకునే వయస్సులో విద్యకే ప్రాధాన్యత ఇవ్వాలని లేపాక్షి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాఘవరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బొల్లవరంలోని గోల్డెన్ పార్క్ నందు లేపాక్షి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రాఘవరెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని సాధించాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి చదువుతో పాటు విలువలు, క్రమశిక్షణ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం యూనివర్సిటి స్థాయి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## 43వ గడియారం సాహిత్య పురస్కారం అందుకున్న సింహరాజ్

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**



నెల్లూరు జిల్లా కందుకూరు తాలూకా మేకపాడు గ్రామానికి చెందిన డాక్టర్ శింగరాజు శ్రీ రామకృష్ణ ప్రసాద రావుకు మహాకవి డాక్టర్ గడియారం వెంకట శేష శాస్త్రి 43వ సాహిత్య పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమం ఆదివారం స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సంధర్బంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ గడియారం వెంకట శేషా శాస్త్రి మంచి కవి అని, ఆయన ఎన్నో రచనలు చేశారని కొనిఆడారు. ఆయన పేరుతో పురస్కారాలు గత 43 సంవత్సరాల నుండి అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గడియారం వెంకట శేషాశర్మ శాస్త్రీ, ముడియం కిశోర్ కుమార్, కొండపి మురళీ, మన ప్రజాసేవాసమితి అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఉపాధ్యాయులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, గడియారం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ముద్దనూరులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు శరన్నవరాత్రులు లలో భాగంగా ఆదివారం నాలుగవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు.

## భవాని దేవి అలంకరణలో భకుతలకు దర్శణమిచ్చిన అమ్మవారు

**చెన్నూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త:**

మండలంలోని రామలింగ చౌడేశ్వరి దేవస్థానం నందు శ్రీ భవాణి దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శణమిచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఎక్కవ రావడం జరుగుతోంది. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా పటిష్టమైన చర్యలను ఆలయ సిబ్బంది ఏర్పాటుచేయడం జరిగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



## శ్రీ విద్యాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మి దేవి





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మిదేవి ఆలయంలో ఆదివారం ఆలయకమిటి అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, సెక్రటరీ కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం శ్రీ విద్యాలక్ష్మిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పగలు ఉభయదాతలుగా మాలేపాటి వెంకటేశ్వరరావు, సతీమణి శ్యామలాదేవి కుటుంబ సభ్యులు, శ్రీ విద్యాలక్ష్మిదేవి అలంకారం ఉభయదాతలుగా పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ జూటూరు నాగరాజ, సతీమణి శైలజారాణి, కుమారుడు వంశీకృష్ణ, వారి సతీమణి శుభదీక్షలతో పాటు పలువురు ఉభయదారులకు ఆలయకమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పత్తి శ్రీనివాసులు, తుమ్మలపెంట సుధాకర్, జూటూరు రవి, మాలేపాటి వెంకటసుబ్బయ్య(బీమా), కొలిశెట్టి శివప్రసాద్, మాలేపాటి సురేష్‌బాబు, సురేష్, తుమ్మలపెంట సురేష్‌బాబు, కోటా శ్రీధర్, మధు, పుల్లయ్య, వల్లంకొండు నాగరాజు, తులసి సుమంత్, కొలపర్తి హేమంత్‌గుప్తా తోపాటు పత్తి రమాదేవి, కొలిశెట్టి రుక్మిణి, అనురాదా పలువురు మహిళలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఈశ్వరీదేవికి విశేష పూజలు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో వెలసిన శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు ఆలయ పీఠాధిపతి సుబ్బరాయుడు స్వామి మరియు సి.వి.నాగేశ్వరరావు, రాజేష్‌తోపాటు పలువురి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నవగ్రహ పూజ, విఘ్నేశ్వర పూజ, శాంతి హోమాలతో పాటు పలు రకాల పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. ఈశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలతో తరలివచ్చి అమ్మవారికి కాయకర్పూరం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అలాగే యోగివేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బరావు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, పత్తి వెంకట నరసింహారావు, పబ్బతి చక్రపాణి, రమణ, కె.రాజేష్, జి. చిన్న బ్రహ్మయ్య ఆచార్యులతో పాటు పలువురు అమ్మవారిని దర్శించుకుని వారికి ఆలయ ప్రాంగణంలో అమ్మవారి వస్త్రంతో సత్కరించి ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పార్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన వాసవిమాత





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

దసరా ఉత్సవాలలో భాగంగా ఆదివారం బద్వేలు పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్‌బాబు, వైభవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు తో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు వేదపండితులు బోయలకుంట్ల సుబ్బనరసయ్య బృందం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు, భక్తి, శ్రద్ధలతో వాసవిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రసాదాలన స్వీకరించారు. రాత్రి పార్వతిదేవి అలంకారంలో వాసవిమాత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా యాదాళ్ల పవన్ కుమార్, సతీమణి సుచిత్ర, యాదాళ్లమల్లికార్జునరావు, సతీమణి శ్వేత, కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణ ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో తరలివచ్చి వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటి సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవామన అవతారంలో దర్శనమిచ్చిన కోదండరామస్వామి





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో ఆదివారం దసరా ఉత్సవాలను ఆలయ కమిటి అధ్యక్షులు పేర్ల జనార్ధన్ రావు, సెక్రటరీ బచ్చునాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యంతో పాటు వివిధ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామివారు శ్రీ వామన అవతార అలంకారంలో దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ జూటూరు నాగరాజ, సతీమణి శైలజారాణి, కుమారుడు వంశీకృష్ణ, వారి సతీమణి శుభదీక్ష లతో పాటు పలువురు ఉభయదారులకు స్వామివారి సన్నిధిలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మదళ్లపల్లె సత్యం, సగళా నాగరాజ, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, యలకంటి సుబ్బరాయుడు, సతీష్, వల్లంకొండు సత్యనారాయణ, చాటకొండు సుబ్బారావు, కొలిశెట్టి శివప్రసాద్‌రావు, పబ్బతి చక్రపాణి, తులసి సుబ్బారావు, పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా వీరభద్ర స్వామి ఆలయంలో తోటోత్సవం

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో ఆదివారం కన్నుల పండువగా తోటోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటి ధర్మకర్త ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, సెక్రటరీ ఇమ్మడిశెట్టి సత్యనారాయణల ఆధ్వర్యంలో వేద పండితులు ఒరుగంటి సీతారామశాస్త్రి, ప్రసాద్(అప్పి) తో పాటు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకం, సహస్రనామార్చనతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి జగన్మోహిణిదేవి అలంకారంలో భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. శాశ్వత ఉభయదాతలు యల్లనూరు వెంకట రమణ, సతీమణి హేమమాలిని కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీలు చిప్పగిరి ఆంజనేయులు, దేవతి సుధాకర్, ట్రెజరర్ దేవతి మల్లికార్జున, వైస్ ప్రెసిడెంట్లు ఓబుళశెట్టి చిన్న సుబ్బరాయుడు, తిరువీధి లక్ష్మణరావు, వడ్లపూటి నాగభూషణం, యువజన సంఘం అధ్యక్షులు చిన్న సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సాయి కార్తీక్, గౌరవాధ్యక్షులు పత్తి సాయి పవన్, అడ్వయిజర్ మిట్టా సాయికుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఒరుగంటి సాహస్ మిత్రతో పాటు పలువురు కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



